జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం | 27 | జూలై | 2025 | పేజీలు : 9



## చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి

- జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలి
- అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో కలిసి నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు



2



# ఘోర రోడ్డు ప్రమాదం

2

- ఇద్దరు ఏపీ ఇంటెలిజెన్స్ డిఎస్పీలు దుర్మరణం
- అడిషనల్ ఎస్పీకి, కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలు
- చౌటుప్పల్‌లో ముందు వాహనాన్ని తప్పించుకోబోయి అదుపుతప్పి ఎదురుగా వచ్చే లారీని ఢీకొనడంతో ప్రమాదం
- సంఘటన స్థలాన్ని సందర్శించిన రాచకొండ సి పి సుధీర్ బాబు



## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

- కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి
- న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్
- కాంగ్రెస్ కార్యకర్తలకు లీగల్ సెల్ న్యాయ సహాయం అందించాలి
- నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

8

## సబ్సిడీ యూరియాను ఇండస్ట్రీకి వాడితే కఠిన చర్యలు

- సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ జులై 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి) : సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు సంయుక్తంగా హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నల్గొండ జిల్లా, హైదరాబాద్ – విజయవాడ రహదారిపై వెలిమినేడు వద్ద ఉన్న యాడ్ బ్లూ, డిఇఎఫ్ సేల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ డిఇఎఫ్ లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే వాడాలని, అలా కాకుండా ఇతర పనులకు వాడవద్దని, ఇండస్ట్రీలకు ఇండస్ట్రీ యూరియానే వాడాలని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవ కేంద్రాల ద్వారా అమ్ముతున్న ఎరువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎరువులను ప్రత్యేకించి యూరియాను దారి మళ్లిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ సబ్సిడీ యూరియాను రైతులు మాత్రమే వాడాలని, అలా కాకుండా పరిశ్రమలకు మళ్లించకూడదని, ఏదైనా పరిశ్రమ సబ్సిడీ యూరియాను వాడితే చట్ట పరంగా

మిగతా 2లో..

## సబ్సిడీ యూరియాను ఇండస్ట్రీకి వాడితే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియాను వాడే అనుమానాస్పద ఇండస్ట్రీలన్నింటి పై పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఇండస్ట్రియల్ యూరియా కాకుండా, సబ్సిడీ యూరియాను వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారని, అంతేకాక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ఎరువుల స్టాకును పరిశీలించారు. రికార్డులన్నిటిని సక్రమంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఎరువులు దుర్వినియోగం కారాదని, ఒకవేళ అలా జరిగితే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, చిట్యాల తహసిల్దార్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి గిరిబాబు, తదితరులు ఉన్నారు.

### కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా

## అమరులకు నివాళులు



ఆత్మకూర్ ఎం, జూలై 26 (ప్రజా జ్యోతి) : కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణార్థం వీరోచితంగా పోరాడి అమరులైన ఇండియన్ ఆర్మీ జవాన్లకు నివాళులు తెలుపుతూ నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహం వద్ద అమరులైన జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురలీకృష్ణ ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్ చెరుకు శ్రీనివాస్ ప్రతి కంఠం శంతన్ రాజు పోతగాని మల్లేష్ గౌడ్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం

చౌటుప్పల్, జులై 26 ( ప్రజాజ్యోతి ) : చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ సమీపంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా అడిషనల్ ఎస్పీ కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం ఏపీ ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగంలో పని చేస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డీఎస్పీలు మేక చక్రధర్ రావు (56), జెల్లు శాంతారావు (55) లు కలిసి కేసు పరిశోధనలో భాగంగా శుక్రవారం రాత్రి స్కార్పియో వాహనంలో విజయవాడ నుండి హైదరాబాద్ కు బయలుదేరారు. శనివారం తెల్లవారుజామున చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజీ వద్దకు చేరుకోగానే అనుకోకుండా ముందు వెళ్తున్న లారీ నీ సడన్ గా ఆపడంతో కారు వేగాన్ని నియంత్రించడంలో భాగంగా కారు డ్రైవర్ నర్సింగ్ రావు సడన్ గా బ్రేక్ వేయడంతో స్కార్పియో కారు అదుపుతప్పి కుడి వైపు ఉన్న డివైడర్ ను దాటి హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు వెళు తున్న సిమెంట్ లారీని ముందు నుండి బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా కారు ముందు భాగంలో కూర్చున్న అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కారు డ్రైవర్ నర్సింగ్ రావు, వెనుక సీట్లలో కూర్చున్న డీఎస్పీలు చక్రధర్ రావు, శాంతారావు లు తీవ్రంగా గాయపడగా అందులో బలమైన గాయాలు తగిలిన డీఎస్పీలు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు కు చెందిన మేక చక్రధర్ రావు (56), శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలం, డోల గ్రామానికి జెల్లు శాంతారావు (55) లు అక్కడికక్కడే మరణించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఏసీబీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తో పాటు పలువురు ఎస్సైలు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్త స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి గాయపడిన అడిషనల్ ఎస్పీ ప్రసాద్, కారు డ్రైవర్ నర్సింగ రావు లను పెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కామినేని



ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదం వల్ల నిలిచిపోయిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ప్రమాదం విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులకు సమాచారం ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన డీఎస్పీలు మేక చక్రధర్ రావు కు భార్య, ఇద్దరు కుమార్తెలు, జెల్లు శాంతారావు కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

### ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాచకొండ సిపి సుధీర్ బాబు

చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు డిఎస్పీ లు మరణించిన సంఘటన స్థలాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. స్థానిక ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డిని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వర్షాకాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఉందని, పోలీసులు కూడ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపి వెంట యాదాద్రి భువనగిరి డిసిపి అక్షాంష్ యాదవ్, రోడ్డు సేఫ్టీ డిసిపి మనోహర్, స్థానిక ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ ఆసుపత్రిని సందర్శించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఎస్పి హఫీజ్, విజయవాడ నుండి కేసు పరిశోధనలో భాగంగా హైదరాబాద్ కు వెళుతున్న స్కార్పియో వాహనం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మరణించగా అడిషనల్ ఎస్పీ తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న ఏపీ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఎస్పీ హఫీజ్ అహ్మద్ శనివారం మధ్యాహ్నం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రి మార్చూరులో ఉన్న డిఎస్పి ల మృతదేహాలను పరిశీలించారు. మృతి చెందిన ఇద్దరు డిఎస్పి ల కుటుంబ సభ్యులను ఓదార్చి ఘటన వివరాలు వెల్లడించారు.

### డీఎస్పీల మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగింత

చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు డిఎస్పీల మృతదేహాలకు చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఏసిపి మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.



## గుత్తాను సన్మానించిన పిఆర్టియు నేతలు

### పిఆర్టియు నూతన అధ్యకునిగా కాలం నారాయణ రెడ్డి



నల్గొండ జులై 26 (ప్రజాజ్యోతి) : తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో పిఆర్టియు యూనియన్ నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే నూతన అధ్యకునిగా ఎన్నికైన కాలం నారాయణ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైనా ప్రెసిడెంట్ ,తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని , బావిభారత పౌరులుగా విద్యార్థులను తయారు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి సూచించారు.

## చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలి



నల్గొండ జులై 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి) : జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. చదువుతోపాటు క్రీడలు, స్విమ్మింగ్ రన్నింగ్ వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నల్గొండ జిల్లా, నార్కెట్పల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించారు. ముందుగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులు, విద్య, భోజనం తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. చదువుతో పాటు, విద్యార్థులకు క్రీడలు అవసరమని, అంతే కాక రన్నింగ్ స్విమ్మింగ్ అన్నింటిలో ప్రవేశం ఉండాలని, అప్పుడే సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధిస్తారని చెప్పారు. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారని, అందువల్ల చదువు పైన దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోను కావద్దని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, లక్ష్యసాధనకు ప్రణాళికతో పాటు, గొప్ప వారిని ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడి పని చేయడం, లక్ష్య సాధన పైనే దృష్టి సారించడం వంటివి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దని, ప్రత్యేకించి డ్రగ్స్, మద్యం, సిగరెట్ తదితర వాటి జోలికి వెళ్ళవద్దని అన్నారు. చెడు అలవాట్ల కారణంగా కేసు నమోదైతే దాన్నుంచి బయటపడడం కష్టమని, భవిష్యత్తులో ఏదైనా ఉద్యోగం సాధించినప్పుడు పోలీసు ద్వారా చేసే వెరిఫికేషన్ సమయంలో ఇవన్నీ అడ్డు వస్తాయని, అందువల్ల ఎట్టి పరిస్థితులలో చెడు వైపు వెళ్ళవద్దని అన్నారు. ఒకసారి చేసే చిన్న తప్పు జీవితాంతం వెండాడుతుందని, దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. బాగా చదువుకునేందుకు జిల్లా యంత్రాంగం తరుపున ఎలాంటి చేయూత కావాలన్నా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



రామన్నపేట, జూలై 26 (ప్రజా జ్యోతి) : రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతటి రమేష్ గౌడ్హసోదరుడుహఅంతటి వేమన గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ బోగారం గ్రామంలో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వేమన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసిహనివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శచారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మా-జీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్,గొరిగే నరసింహ, సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎస్కే చాంద్, బత్తుల వెంకన్న,ఆవుల నరేందర్, కూనూరు శ్రీనివాస్,అంతటి మల్లేశం,మేడి కృష్ణ, కూనూరు గణేష్, కర్రె శీను, బద్దుల కుమార్, చెరుకు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు కింద అమ్మనబోలులో పెన్షన్లు పంపిణీ



నార్కట్ పల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్లు సేఫ్ రిగ్నిజేషన్ యాప్ ను నార్కట్ పల్లి మండలం అమనబోలు గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ గోవర్ధన్,నార్కట్ పల్లి ఎంపీడీవో కే ఉమేష్ చారి, పోస్టల్ డిపార్ట్మెంట్ నుండి ఎస్పీ రఘునాథ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎలందర్ రెడ్డి, బిపిఎం దిలీప్, ఎంపీ ఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు అయినా నాటాలి

**చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి**

**చిట్యాలలో మొక్కలు నాటిన బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి**



చిట్యాల జులై 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి) : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 సంవత్సరాల మోడీ పాలన సందర్భంగా పూర్తయిన సందర్భంగా వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్ ఆధ్వర్యంలో చిట్యాల హైస్కూల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ హాజరై మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు నాటాలి, నాటిన ప్రతి చెట్టును సంరక్షిస్తూ కాపాడాలి, అని అన్నారు. మోడీ యొక్క 11 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేసినట్టు అదేవిధంగా వ్యవసాయ రంగానికి వైద్య రంగానికి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పేదవారికి పక్కా గృహ నిర్మాణం చేపట్టే విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి గొప్ప ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్, , బిజెపి జిల్లా కౌన్సిల్ మె%శీ%బర్ కూరెల్ల శ్రీను, బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కందాటి చంద్రారెడ్డి, సుంచు శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు పల్లె వెంకన్న గౌడ్, జయ్యారపు రామకృష్ణ, గంజి గోవర్ధన్, బీజేపీ చిట్యాల నాయకులు కన్నెబోయిన మురళి, తీగల శివ, కంభంపాటి సతీష్, పాలకూరి వెంకటేష్, తో పాటుగా హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

**జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న**

## తమలపాకుల సైదులు

**తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డు**



కోదాడ టౌన్ ,జూలై 26 ( ప్రజా జ్యోతి) : కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత తమలపాకుల సైదులుకు నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్ వరించింది. కాగా ఈరోజు శనివారం హైదరాబాదులో జరిగిన త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, విశ్రాంత న్యాయమూర్తి మధుసూదన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గతంలో సూక్ష్మ కళారూపాలు 501 బియ్యపు గింజలపై ఎనిమిది భాషల జాతీయ గీతం రాయడం జరిగిందని 13 మిల్లిలా చెస్ బోర్డు విత్ కాయిన్స్ వంటి ఎన్నో కళారూపాలు తాను తయారు చేసినందుకు గుర్తింపుగా తనకు అవార్డు రావడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. తమలపాకుల సైదులకు అవార్డు రావడం పట్ల పలువురు కోదాడ పట్టణ ప్రము-ఖులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

---

## అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ

- ఎదలు రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి
- అనంతగిరి మండలంలో కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ
- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- ఆర్ డి ఓ సూర్యనారాయణ, ఎం ఆర్ ఓ హిమబిందు



అనంతగిరి,జులై26 (ప్రజాజ్యోతి) : అనంతగిరి మండల కేంద్రంలో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశానుసారం శనివారం రోజున రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ,ఎంఆర్ఓ హిమబిందు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలని రేషన్ కార్డు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తుందని రేషన్ కార్డులో పేర్లు నమోదు కాని వారు నమోదు చేసుకోవాలని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు ఎవరైనా చనిపోయినా లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదయి ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈరోజు నెరవేరిందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తుందని వీటన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతగిరి మండలంలో కొత్తగా సుమారు 675 రేషన్ కార్డులు పంపిణీ చేశారని తెలిపారు రేషన్ కార్డు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డును మంజూరు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకట నగేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య,బాబు నాయక్, కృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ రామ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, నాగేందర్ రెడ్డి,కలకోవ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు,బద్దం కృష్ణారెడ్డి, బుర్ర నర్సిరెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, హమనుతుల వెంకటయ్య,జ్ఞనేదార్ రెడ్డి, దస్తగిరి, అనిల్ రెడ్డి, నాగుల మీరా, కిరణ్ రెడ్డి, వేణు నాయక్, బి.సత్యనారాయణ, కే.వేణు,రెవిన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే బాలు నాయక్ పై అసత్య ప్రచారాలు చేస్తే ఖబర్దార్

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించుకోవద్దు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి**



మల్లేపల్లి, జులై 26 (ప్రజాజ్యోతి) : దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పై సోషల్ మీడియాలో, వివిధ పత్రికల్లో వచ్చిన విషయాలను ఖండిస్తున్నట్లు కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న సామాగ్రి, ఫర్నిచర్, ఏసీలు కుర్చీలు, సోఫా సెట్ ఆఖరికి బాత్రూంలో సబ్బు పెట్టే ను కూడా వదలకుండా వారు ఎత్తుకొని పోయారనీ, వాటిపై దొంగతనాలు చేశారనీ పోలీస్ స్టేషన్లో కూడా అధికారులు ఫిర్యాదు చేశారనీ తెలిపారు.క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సామాగ్రి తీసుకోపోవడంతోనే రీన్నోవేషన్ చేయించారని వారు తెలిపారు. ఇది వారి వ్యక్తిగత ఇల్లు కాదని, క్యాంపు కార్యాలయంలో వసతులు ఏర్పాటు చేయడం కూడా తప్పేనా అని వారు ప్రశ్నించా రు.ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి దేవరకొండలో సొంత ఇల్లు కలదు అని యూట్యూబ్ ఛానల్లో వచ్చిన వార్త అవాస్తవం ఏక్కడ ఇల్లు ఉందో చూపెట్టాల్సిందిగా కోరుతున్నాము. అలాగే పలు చానల్లో ఎమ్మెల్యే గారికి తన ఇంటికి రీన్నోవేషన్ చేపిస్తున్నారని చెబుతున్నారు ఎమ్మెల్యే గారు క్యాంపు కార్యాలయానికి రీన్నోవేషన్ చేపించుకున్నారు.అలాగే గతంలో అక్కడ నిర్మాణాల్లో పలు లోపాలు ఉండడం వల్ల రీ కన్స్ట్రక్షన్ చేయడం జరిగింది. దీనిపై టిఆర్ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం తగదు.టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో నిర్మించిన క్యాంపు కార్యాలయంలో వర్షం వస్తే ఉండలేని పరిస్థితిలో ఉందని వారు తెలిపారు. దొంగతనాలు చేసిన వాళ్లు కూడా మాట్లాడడం విడ్డూర మని వారు అన్నారు.ఎమ్మెల్యే గారిపై సామాజిక మాధ్య మాలలో అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వారు ఖబర్దార్ అని వారు హెచ్చరించారు. బాలు నాయక్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించుకోవద్దని వారు హెచ్చరించారు.

---

## కేంద్రం బిసి రిజర్వేషన్ ఆమోదించాలి!

**సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్**

**బిజెపి నేతలు బిల్లుకు మద్దతు ఇచ్చే చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



తుంగతుర్తి, జులై 26, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టుగానే 42% రిజర్వేషన్లను రూపొందించి రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిందని, అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలిపే పార్లమెంట్లో ఆమోదించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. శనివారం ఆయన తుంగతుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ... విద్య ఉద్యోగం లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కల్పించే మంచి ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం పొందేలా రాష్ట్ర బిజెపి నేతలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి బీసీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో ఆమోదం చేసి కేంద్రానికి పంపింది అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎంతసేపు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం కాదని చిత్తశుద్ధి ఉంటే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇటీవలనే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపడంతో పాటు స్థానిక సంస్థల బీసీ కులగలతో పాటు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న చిల్లర మాటలను కట్టిపెట్టి బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు.

---

**సత్యనారాయణ దేవాలయంలో**

## 29న ప్రత్యేక పూజలు

**ఆలయ ప్రధాన అర్చకులు**



నాగార్జునసాగర్ జులై 26 (ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈనెల 29న శ్రావణ మంగళవారం పురస్కరించు కొని ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ అర్చకులు రాదయ్యచార్యులు, వెంకట కృష్ణమాచార్యులు తెలిపారు. శ్రావణ మంగళవారం రోజున గోదా తిరు నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు తోపాటు కలశ స్థాపన,108 మంది ముత్తైదువులతో లక్ష కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణం,విష్ణు సహస్ర పారాయణం,లక్ష్మి అష్టోత్తర పారాయణం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఎరుపు లేదా పసుపు రంగు దుస్తులను ధరించి దేవాలయానికి రావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

---

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాసం



చింతపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఇదే గ్రామానికి చెందిన పడాల అక్రమ్ మాదవిల కుమారుడు శశివరుణ్ కి అంగన్వాడీ సూపర్వైజర్ సుగుణ,టీచర్ మమత తో కలిసి బాలునికి అక్షరాబ్యాసం నిర్వహించారు.అనంతరం సూపర్వేజర్ సుగుణ మాట్లాడుతు అంగన్వాడీ కేంద్రాలే చిన్నారులకు భవిష్యత్తుకి పునాది అని. ఆటపాటలతో పాటు విద్యను కూడ చిన్నారులకు అర్ధమయ్యే విధంగా టీచర్స్ బోధిస్తారని,మంచి పోషకహరాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వేజర్ సుగుణ,టీచర్ మమత,ఆయ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు

**విద్యార్థులు నేరాల జోలికి వెళ్ళవద్దు**
**మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**
**1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్**



కోదాడ టౌన్, జూలై 26 ( ప్రజాజ్యోతి) : విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదు అన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేష్ మరణం సిపిఎం పార్టీ, భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య**



చిట్యాల, జులై 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి) : శివనేనిగూడెం సిపిఎం పార్టీ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు కా, రుద్రవరం మహేష్ (48) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం నాడు మహేష్ మృతి చెందినట్లు తెలిసి, వారు శివనేనిగూడెం లోని ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ మరణం సిపిఎం పార్టీకే కాకుండా భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటని అన్నారు. మహేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహేష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, మేడి సుగుణమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు గుండాల యాదయ్య, చొప్పరి లింగయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శంకరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కార్మికులకు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ**
**ముఖ్య అతిధిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, జులై 26 (ప్రజాజ్యోతి) : భువనగిరి పురపాలక సంఘు కార్యాలయం,నందు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎ,భాస్కర రావు ఆధ్వర్యంలో మరియు మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం, సమక్షంలో ఆర్కే హాస్పిటల్ మరియు కామినేని, హాస్పిటల్ వారి యొక్క చావా ఫౌండేషన్ తరఫున పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ప్రతినిత్యం ప్రజల కొరకు ప్రజల ఆరోగ్యం గురించి వారి యొక్క ఆరోగ్యాన్ని పనంగా పెట్టి ప్రజలకు,సేవ చేసి పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుటలో కార్మికులు ముందు వరుసలో ఉంటున్నారని,అదేవిధంగా భువనగిరి పట్టణాన్ని ప్రతి రోజు కూడా,పరిశుభ్రంగా ఉంచి అన్ని రకాలైనటువంటీ కార్యక్రమాల్లో పాల్గొని మరియు ప్రజలను భాగస్వాములుగా,చేసుకొని పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా మనమంతా ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి పద్ధతులు పాటించాలి అనే విషయాన్ని మరియు అదేవిధంగా ఆరోగ్యపరంగా కార్మికులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అనే విషయాన్ని తెలియజేయడంతో పాటు పురపాలక సంఘు కార్యాల యము వారికి వారి ఆరోగ్యం గురించి హెల్త్ క్యాంపులు కండక్ట్,చేస్తూ వారి యొక్క జనరల్ హెల్త్ చెకప్ చేపిస్తూ వారికి కావలసిన టువంటి మందులను అదేవిధంగా ఆరోగ్యకరమైనటువంటి జాగ్రత్తలు టెస్టులను ఇందులో ప్రత్యేకంగా ఈసీజీ,టుడి ఈకో, బి,ఎం,డి,షుగర్ మరియు బ్లడ్ వంటి అన్ని రకాల చేపించి, ఆర్థోపెడిషియన్, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్లందరూ కార్మికులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వారి యొక్క ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తెలిపి మందులు అందజే యడం జరిగింది. మరియు కార్మికుల యొక్క ఆరోగ్యాలపై శ్రద్ధ వహించి వారిని కాపాడుకొని మన పట్టణాన్ని,పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలందరూ వారికి సహకరించి వారిని జాగ్రత్తగా చూసుకుని మన



పట్టణాన్ని పరిశుభ్రతలకు ముందు ఉంచాలని తెలియజేశారు.ఇటి కార్యక్రమంలో అధికారులు,డాక్టర్లు,వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన ఆసరా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ



చిట్యాల, జులై 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి) : ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ శనివారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లిక%శీ%టి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసరా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న వినుత్న సేవా కార్యక్రమాల వివరాలను హరికృష్ణ ఎమ్మెల్సీకి వివరించారు. సామాజిక సేవా రంగంలో ఆసర సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయ%శీ% అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లా చారి, నందిపాటి హరీష్, నర్రా ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం



నడిగూడెం, జులై 26 (ప్రజాజ్యోతి) : నలభై సంవత్సరాల క్రితం నడిగూడెం లోని శ్రీకొల్లు పాపయ్య చౌదరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కలసి చదువుకొని 1983-84 లో పదవతరగతి పూర్తి చేసుకొని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న బాల్యమిత్రులు తమ లో ఒకరికి అనారోగ్య సమస్య వచ్చి వైద్యం చేయించుకుంటున్న మిత్రునికి 74 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. మిత్రుడు హఫీజ్ కోదాడ లో నివాసం ఉంటున్నాడు మిత్రులంతా కలిసి సమీకరించిన మొత్తాన్ని అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అప్పగించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు డాక్టర్ సందీప్ ,డాక్టర్ జంపాల శ్రీనివాస్,శ్రీనివాసాచారి డి ఈ ఈ,మౌలానా,భిక్షమాచారి, హరిశంకర్,గులాం, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు...

# చిన్నపాటి వర్షానికే వీధులు బురదమయం

**బురద కంపు భరించలేకపోతున్నాం సమస్యను పరిష్కరించండి**

**వర్షపు నీటిలో నడిచి నిరసన తెలిపి**



కోదాడ రూరల్ , జూలై 26 (ప్రజా జ్యోతి) : కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో పీర్ల సావిటి సెంటర్ ముంద్ర సీతయ్య వీధిలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఆ వీధిలో ఉండే స్థానికులు వర్షపు నీటిలో నడిచి నిరసన తెలిపారు. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో డ్రైనేజీ నీరు, వర్షపు నీరు రోజుల తరబడి సీసీ రోడ్డు పైన నిలిచిపోవడంతో బురదగా మారి బయటకు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన తమ బాధను పట్టించుకోవడం లేదన్నారు. రాత్రి వేళలో వీధిలో నడవాలంటేనే భయంగా ఉందని దోమలు, దుర్వాసనతో జ్వరాలు అనేక వ్యాధులు చుట్టుముట్టి అనారోగ్యం బరిన పడుతున్నామని తమ ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**-మాదాల భూషయ్య, నల్ల బండ గూడెం గ్రామవాసి**



వర్షపు నీరు తో చాలా ఇబ్బందులు పడుతున్నాం. డ్రైనేజీలు లేకపోవడంతో మరుగు నీరు, వర్షపు నీరు కలిసి చాలా రోజులపాటు సిసి రోడ్డు పోయిన నిలిచిపోవడంతో బురదగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

**-గుంజా స్వరాజ్యం నల్లబండగూడెం గ్రామవాసి**



రోజుల తరబడి రోడ్డుపైనే వర్షం నీరు చేరడంతో దుర్గంధంతో భరించరని వాసనతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. దోమల వ్యాప్తితో జ్వరాలు, అనారోగ్య సమస్యలతో రోగాల బరిన పడుతున్నాం. ఇప్పటికైనా మా ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించండి.

# లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేస్తున్న కృషి

**మదన్ మోహన్ రేపాల,**
**లైన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్**

మునుగోడు: జూలై 26 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని parimaryస్కూల్లో లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ వారిచే MPPS లో చదువుతున్న 200 మంది విద్యార్ధులకు సుమారు రూ.1,00,000 ల విలువగల షూ, టై, బెల్ట్, బ్యాడ్జి, ID card లను ముఖ్య అతిధి గా విచ్చేసిన లైన్స్ గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేశారు




అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్ధులకు మా లైన్స్ క్లబ్ లు చేయూత నిస్తామని,జిల్లా వ్యాప్తంగా వందల క్లబ్ లు ఉన్నాయని వాటి అన్నింటిని వాడుకొని ముందుకు పోవాలని వారు చెప్పారు, ఇక్కడ పని చేస్తున్న HM సుంకరి బిక్షం గౌడ్ వేల మంది వేలాది మంది ఉపాధ్యాయులకు సేవ చేసిన నాయకుడు అని ,అదే పట్టుదలతో ఒక ప్రభుత్వ చిన్న బడిలో 200 మంది విద్యార్ధులను చేర్పించి అందరికీ ఆదర్శ ప్రాయుడు అయ్యాడని వారు కొని యాడారు. అదే విధంగా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సుంకరి బిక్షం మాట్లాడుతూ.. పట్టుదలతో చదివే పేద విద్యార్ధుకావలసిన మెటీరియల్స్అందిస్తామని చెప్పారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 167 స్కూల్ లలో యువ వికాస్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసి విద్యార్ధులు పక్క తోవ తొక్క కుండా నిష్ణాతుల చేత మోటివేషన్ క్లాసెస్ ఇప్పిస్తున్నాం అని వారు చెప్పారు అదేవిధంగా నల్లగొండ, ఖమ్మం జిల్లాలో వందల క్లబ్ లు ఉన్నాయని అందులో సేవారంగం లో నల్లగొండ క్లబ్ ఆఫ్ ఎలైట్ ముందు వరసలో ఉందని, అందులోని సభ్యులు ప్రతి ఒక్కరు ఎంతో సేవా భావం తో ముందుకు పోతున్నారు అని , ఇలాంటి క్లబ్ ల పని తీరుపై లైన్స్ క్లబ్ ల ప్రతిభ పెరుగుతుందని ఎలైట్ PST లు కిరణ్ కుమార్ సాధు, శ్రీనివాస్ రెడ్డి పోతినేని,రామకృష్ణ యశబోయిన గార్లను అభినందించ చేయడం జరిగింది




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల MEO మల్లేశం మాట్లాడుతూ MPPS మునుగోడు నల్లగొండ జిల్లాకు ఒక ఐకాన్ గా మారింది అని,ఇక్కడ పని చేస్తున్న 5 గురు టీచర్స్ నబూతో నబీవ్యష్టు ఉన్నారని వారు కొని ఇంకా ఈ కార్యక్రమం లో PRTU మునుగోడు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్ పాషా,మేకల అన్నేపురెడ్డి గార్లు, రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్,కళావతి,లయన్ అద్దంకి సునీల్, ఎలైట్ సభ్యులు మల్యాల మల్లయ్య, ,గోవిందరెడ్డి,బోయపల్లి వెంకటేశ్వర్లు,,శ్రీనివాస్ రెడ్డి,,రాంరెడ్డి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్**



వేములపల్లి జూలై 26 ప్రజాజ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళల పట్ల చిత్తశుద్ధి లేకుండా పోయిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు మహిళలకు అదిచేస్తా ఇది చేస్తామని ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకొని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. మహిళలకు ఎన్నికల్లో ఇండ్ల కేటాయింపుల్లో మహిళలకు మొండి చెయ్యి చూపిందని చూపిందని మండిపడ్డారు. మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రావు సైదులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ



భూదాన్ పోచంపల్లి, జులై 26 (ప్రజాజ్యోతి) : మండలంలోని జలాల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద గ్రామీణ తీర్థ సంస్థలో నిరుద్యోగ యువతి యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్. ఎన్. కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బేసిక్ కంప్యూటర్స్ 2 నెలల కాలపరిమితి, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ అండ్ సర్వీస్పై ఆసక్తి కలిగిన యువతి యువకులు అవసరమైన సర్టిఫికెట్లు తీసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఏదైనా సమాచారం కోసం 9133908000, 9133908111, 9948466111 సంప్రదించాలని తెలిపారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

**జడ్జి ఎండి.గౌస్ పాషా**
**విద్యార్థులకు చట్టాలు, బాల్యవివాహాలు వంటి విషయాలపై అవగాహన కల్పించిన జడ్జి**

తుంగతుర్తి, జులై 26 (ప్రజా జ్యోతి) : చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని జడ్జి ఎండి.గౌస్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థినీలకు మండల లీగల్ సెల్ లిట్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ధృడ సంకల్పం, నిబద్ధత అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలన్నారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రను చదవాలని, బాలికలు ఏదైనా సమస్య వస్తే భయపడి ఆందోళనకు గురి కావద్దని, ధైర్యంగా ఉండి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యం సులభంగా సాధించవచ్చని బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం చట్టాలు, హక్కులు, బాల్యవివాహాలు, అక్షరాస్యత, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు జడ్జి తన సొంత ఖర్చులతో పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్, ఎంఈఓ బోయిని లింగయ్య, సీఐ నరసింహారావు, న్యాయవాదులు తాళ్లపల్లి సత్యనారాయణ, గుగులోతు రాజారాం నాయక్, జిలకర చంద్రమౌళి, జిల్లా కుమారస్వామి, కారింగుల వెంకటేశ్వర్లు, సతీష్, ఎస్ఓ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయండి

**చౌటుప్పల్ లో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ**
**జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య**

చౌటుప్పల్, జులై 26 (ప్రజా జ్యోతి) : సిపిఐ నాలుగు వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ లో సిపిఐ నాలుగవ జిల్లా మహాసభ కరపత్రాలను చౌటుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బచ్చన గోని గాలయ్య మాట్లాడుతూ.. ఈనెల 29న వలిగొండలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ నాలుగ వ మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ జిల్లాలో అనేక ఉద్యమాలు చేపడుతుందన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు లని పూర్తిచేయాలనీ, అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పతకాలు అందేలా పైరవీలు లేని పాలనను అందించాలన్నారు,జిల్లా సమగ్రభివృద్ధి కోసం ప్రజా పోరాటాల రూపకల్పనకు జిల్లా మహాసభ లో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించబోతున్నట్లు తెలిపారు. ఈ మహాసభ కు జిల్లాలోని అన్ని మండలాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, రోషణగారి అంజయ్య, నీళ్ల బిక్షపతి, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**టిఎంఓఎ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



భువనగిరి, జులై 26 (ప్రజాజ్యోతి) : మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎంఓఏ తెలంగాణ,మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్) కృషి చేస్తుందని,అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రఘు,ప్రధానకార్యదర్శి కొత్త కిరణ్కుమార్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో టీఎంఓఏ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నిక, సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్,ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, ఈఎస్డీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తున్నట్టు తెలిపారు. సంఘం సభ్యత్వాలు పెంచి, సంఘం బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా నూతనకమిటీని ఎన్ను కున్నారు.గౌరవ అధ్యక్షునిగా ఎమ్డి.మోహిన్, అధ్యక్షునిగా సయ్యద్ జానీ అలీ, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా టి.సజన్లాల్, వి.భాస్కర్ ఉపాధ్యక్షులుగా జి.ఎల్లేశ్,ఎం.శ్రీనివాస్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎ.ప్రశాంతి,జాయింట్ సెక్రటరీలుగా బింగి భరత్ కుమార్,ఎన్.జంగయ్య సభ్యులుగా శంకర్,మురళి సంపత్,సత్యనారాయణలను ఎన్నుకున్నారు.ఈ సమావే శంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాస జగదీశ్వర్ అశ్విన్,రాష్ట్ర బాధ్యులు పి.చందు,కోటేశ్ జిల్లా మీ సేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# వనమహోత్సవం, పారిశుద్ధ్యంపై అవగాహన



జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఆలేరు, జూలై 26 (ప్రజాజ్యోతి) : వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గారి సూచనలతో ఆలేరు పట్టణంలో గత పది రోజులుగా ఆలేర్ పట్టణంలో విస్తృత స్థాయిలో వనమహోత్సవం, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి మంజుల, మేనేజర్ జగన్ మోహన్, వనమహోత్సవం ఇన్చార్జి డి నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పదకొండు వ వార్డులో తడి మరియు పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. ప్రతి ఇంటి గృహిణికి పారిశుద్ధ్య వాహనానికి చెత్తను ఎలా అందించాలో వివరంగా సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలన్న ఉద్దేశంతో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. పదకొండు వ వార్డు కార్యాలయాన్ని కొత్తగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్ గారు వార్డులో ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, స్థానిక అధికారులతో తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, వనమహోత్సవ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు మంచి స్పందనను పొందినట్టు అధికారులు తెలిపారు.

# డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మైనర్లకు కౌన్సిలింగ్

ఎస్సై రమేష్



మల్లేపల్లి,జూలై 26 (ప్రజాజ్యోతి) : మల్లేపల్లి టౌన్ యందు సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిని స్పెషల్ డ్రైవ్ చేబట్టి 20 టూ వీలర్ వాహనాలను పట్టుకొని అవగాహన కల్పించి జరిమానా విదించినట్టు మల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ వాహన యజమానులూ తస్మాత్ జాగ్రత్త.. కొడుకు మారాం చేస్తున్నాడని, ఇంట్లోకి ఏదైనా అవసరాల నిమిత్తం మైనర్లకు బైక్ తాళాలు ఇస్తున్నారా అయితే మీకు జైలు శిక్ష తప్పదు. ఇకపై వాహనాలు నడు ఓపుతూ మైనర్లు రోడ్ల మీదకు వస్తే బైక్ యజమానులపై కేసులు తప్పవని మల్లేపల్లి ఎస్సై రమేష్ హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పోలీసులకు చిక్కితే వాహనం ఇచ్చిన తల్లిదండ్రులకు లేదా ఆ వాహన యజమానికి 3నెలల జైలు శిక్షతోపాటు, రూ. 5వేల జరిమానా విధించనున్నట్లు మల్లేపల్లి ఎస్సై రమేష్ తెలిపారు. మైనర్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

బీజేపీ నేతలు ధీమా

సమావేశంలో మాట్లాడుతున్న కాదూరి అచ్చయ్య



ఆలేరు: జూలై 26 (ప్రజాజ్యోతి) :రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆలేరు పట్టణములోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్‌లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత అందరికీ తీవ్ర అన్యాయం జరిగిందని, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది ఒకటే ఎజెండా ప్రజలను మోసం చేయడం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతోందని, అదే ఆకర్షణతో రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామాగ్రామాన ప్రచారం చేస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా శ్రమించాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారీ కృష్ణ, కిషన్ మోర్చా రాష్ట్ర నాయకులు సత్యం, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాసాపేట రాజు, రవి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, కార్యదర్శులు బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్, గడ్డం సందీప్, శ్యామల శ్రీకాంత్, సాయినాథ్, రాము, కాంద్రాజు శ్రీనివాస్, గాజుల సారయ్య, గాజరాజుల శంకర్, శ్రీకాంత్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గిరిబోయిన పరశురాములు, నాయకులు చింతకింది నాగరాజు, కోల సందీప్, శివ, కొండి మధు, జాలపు రాజిరెడ్డి, చింతకిది భాస్కర్, భరత్, కమలాకర్, సంతోష్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు దొంగల అరెస్టు

ఆటో, గేట్ వాల్వ్ స్వాధీనం



మిర్యాలగూడ, జులై 26,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మున్సిపాలిటీకి చెందిన విలువైన పాత ఇనుమును అపహరించిన నలుగురు దొంగలను అదుపులోకి తీసుకొన్నట్లు వన్ టౌన్ సిఐ మోతీరామ్ తెలిపారు. శనివారం వంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన కేదారి కోటేష్, కత్తుల సాయికుమార్, ఉబ్బపల్లి వేణు, ఈగల రాకేష్ లు ముఠాగా ఏర్పడి పాత మార్కెట్ యార్డులో మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ కు చెందిన వాచ్మెన్ గదిలో సుమారు టన్ను బరువున్న గేట్ వాల్వ్ ఉండగా, దానిపై కన్నేసిన సదరు నిందితులు ఈనెల 23వ తారీకున దొంగిలించి సమీపంలోని కంపచెట్ల మధ్యలో దాచి పెట్టారు. తిరిగి అట్టి గేట్ వాల్వ్ ను పాత ఇనుము షాపు లో అమ్ముకునేందుకు శనివారం కేదారి కోటేష్ కు చెందిన ఆటోలో తరలిస్తుండగా, రాజీవ్ చౌక్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న వన్ టౌన్ పోలీసులు వాహనాన్ని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వాల్వ్ విలువ సుమారు 80,000 రూపాయలు ఉంటుంద న్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశం మేరకు కేసును చాకచక్యంగా చేదించిన వన్ టౌన్ ఎస్ఐ ఏ.సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దైద సైదులు, కానిస్టేబుల్స్ సిహెచ్ వెంకటేశ్వర్లు, బి ప్రసాద్ లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల ఏర్పాటు



నడిగూడెం, జులై 26 (ప్రజాజ్యోతి) : వర్షపు నీరు వృధా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలను నిర్మించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నడిగూడెం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ కోరారు. శనివారం నడిగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జిల్లా పిడి అప్పారావుతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఇమామ్, ఎంపీఓ విజయ్ కుమారి,ఏపీవో రవీందర్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టీఎ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బోనాల జాతరకు కుమ్మరులు ఐక్యంగా తరలి రావాలి

బోనాల జాతర నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడూరి చంద్రం

తెలంగాణ కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మపాటి సతీష్

చిట్యాల, జులై 26 (ప్రజాజ్యోతిప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27వ తారికున కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే కుమ్మర్ల శ్రావణ మాసం తొలి బోనాల జాతర కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం, పెద్దకాపర్తి, అరేగూడెం, చిన్నకపర్తి, ఉరుమడ్ల గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనాల జాతర కో కన్వీనర్ తడూరి చంద్రం, తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి సతీష్, అరెగూడెం మాజీ సర్పంచ్ ఆరూరి లాలమ్మ స్వామి, చిట్యాల మండల యువజన అధ్యక్షుడు పాకాల దినేష్, పెద్ద కాపర్తి, నీలకంఠం కృష్ణయ్య, నిలకంఠం లింగస్వామి, ఆరెగూడెం, ఆరూరి మత్స్యగిరి, శ్రీను, ఆరూరి నరసింహ, శంకరయ్య, చంద్రయ్య, లింగయ్య, నరేందర్, ఉరుమడ్ల, పాకాల సత్యనారాయణ, పాకాల అయిలయ్య, పాకాల మల్లేష్, పాకాల యాదయ్య, పాకాల శంకరయ్య, పాకాల వినోద్, పాకాల మధు, పాకాల రాకేష్, పాకాల విష్వతేజ, చిన్న కాపర్తి, పాకాల కిరణ్, సోమయ్య, యాదయ్య, నవీన్, లచ్చయ్య, లక్ష్మమ్మ, అండాలు, నాగరాజు, చంద్రయ్య, మధు కుమార్, నవీన్ కుమార్, జగన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ ఎట్టయ్య 17వ వర్ధంతి సభ



ఎట్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలేరు, జూలై 26 (ప్రజా జ్యోతి) : ఆలేరు మండల ప్రజాపరిషత్ మొట్టమొదటి అధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సూదగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సభ అయన స్వగ్రామం ఆలేరు మండలం శర్బనపురం గ్రామం సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు సీనియర్ నాయకుడు సూదగాని సత్యరాజయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కామ్రేడ్ ఎట్టయ్య ఈ ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకులుగా నిలిచారని, వెట్టి చాకిరి, దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ఆయన పోరాటాలు ప్రజలలో చైతన్యం నింపాయి అన్నారు. అయన ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీధినాటకాలు, కళారూపాల ద్వారా ఉద్యమానికి దిక్సూచి అయ్యారు అని ప్రశంసించారు. మండలాల ఏర్పాటులో ఆలేరు ఎంపీపీగా ప్రత్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మొదటి కమ్యూనిస్టు నేతగా గుర్తింపు పొందిన ఎట్టయ్య ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే కట్టుబడి పనిచేసారని అన్నారు. అవినీతి, బంధుప్రీతి లేకుండా సమాజంలోని అట్టడుగు వర్గాల శ్రేయస్సే ఆయన లక్ష్యంగా కృషి చేశారని అన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య, ఎట్టయ్య గారి సతీమణి సూదగాని చంద్రకళ, సిఐటియు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, మాజీ సర్పంచులు సైదాపురం నర్సయ్య, సీత శ్రీహరి, సూదగాని నర్సమ్మ, జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, గడ్డమీది యాదగిరి, వడ్డే మాను బాలరాజు, బుగ్గ ఎర్రయ్య, సూదగాని నరేందర్, తాళ్లపల్లి గణేష్, చెక్క పరశు రాములు, రామచర్ల సిద్ధులు, అంగడి నగేష్, సూదగాని మల్లేశ్, అంగడి శ్రీను, కళమ్మ, లక్ష్మి, పెంటమ్మ, మణెమ్మ, బిక్షపతి, నర్సింగరావు, బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ వర్ధంతి సభలో పాల్గొన్న నేతలు కామ్రేడ్ ఎట్టయ్య గారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన నిబద్ధత, త్యాగస్వభావం, ప్రజల పట్ల ఆయన పోరాట భావజాలాన్ని యువతలో నాటేలా తమ శ్రమను అర్పించాలంటూ పిలుపునిచ్చారు.

## కురుపాటి సునైనా పుట్టినరోజు అన్నదానం



నార్కట్‌పల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి): LB నగర్ వాస్తవ్యులు కురుపాటి యాదగిరి కవిత కూతురు కురుపాటి సునైన (సోను ) పుట్టినరోజు న నిరుపేదలకు నిస్సహాయులకు, నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసే వారికీ 100మందికి అన్నదానం చేయడం జరిగింది. వర్షం కురుస్తున్న కాని మనం స్వచ్చంద సంస్థ అన్నదానం ఆపకుండా అభగ్యుల ఆకలి తీర్చుస్తున్న ఈ సంస్థ ని అభినందించారు. వీరి సంకల్పం గొప్పది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధైదా క్రిష్ణ ప్రియా, కురుపాటి మణికంత్, కురుపాటి అష్మిత పాల్గొన్నారు.

## చేపల వేటపై అవగాహన

**మత్సకారులకు అవగాహన కల్పించిన అధికారులు**

**మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్**

చింతలపాలెం, జూలై 26 (ప్రజా జ్యోతి) : జూలై, ఆగస్టు నెలలు చేపల ఉత్పత్తి కాలం కావడంతో చేపల వేటపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో మత్సకారులు నదుల్లో వేటకు దిగరాదని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్ స్పష్టం చేశారు. చింతలపాలెం మండలం లోని అడ్లూరు, పాత వెల్లటూరు, నెమలిపురి కాలనీ ప్రాంతాల్లో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన, నదిలో వేటకు దిగిన కొంతమందిని నిలిపివేసి నిబంధనలను వివరించారు. నిషేధాన్ని లక్ష్యలో పెట్టకుండా చేపల వేట చేస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు నెలలు వేటకు దూరంగా ఉంటే, తర్వాత ఎక్కువగా చేపలు దొరుకుతాయని. లైసెన్సు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిబంధనల్ని అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ తనిఖీల్లో ఫిషర్ మెన్ సతీష్, సుజాత, డేటా ఎంట్రీ ఆపరేటర్ రోజి, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు**



మునగాల, జులై 26 (ప్రజాజ్యోతి) : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలక పార్టీల ప్రభుత్వాలు అధికార దాహంతో అనేక వాగ్దానాలు చేసి ఆచరణలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం మాధవరం గ్రామంలో దేశ గాని వీరబాబు అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, అక్రమ సంపాదన వెలికి తీస్తామని ,సంవత్సరంకు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నేడు పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి వేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసే వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కంపెనీ వ్యవసాయ విధానాలు అమలు చేయాలని చూసింది ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో 13 నెలల పాటు ఢిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేస్తే మోడీ దిగివచ్చి వ్యవసాయ చట్టాలను అమలు చేయటం రద్దు పరిచారని అన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చులకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టు నాగయ్య, ఆరే రామ కృష్ణ రెడ్డి, శాఖా కార్యదర్శులు వీరబాబు, వీరస్వామి, శేఖర్ రెడ్డి, జానకి రెడ్డి నారాయణరెడ్డి సుందరయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## విలేఖరి వీరేశంను పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూలై 26 (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం ప్రజాజ్యోతి పత్రిక ఇన్చార్జి సిలివేరు వీరేశం కుటుంబాన్ని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి పరామర్శించారు. విలేకరి వీరేశం తండ్రి చిలివేరు నరసింహ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న చలమల్ల కృష్ణారెడ్డి శనివారం వీరేశం కుటుంబాన్ని పరామర్శించారు. మరణించిన చిలువేరు నరసింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాసమల్ల యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, నాయకులు చెక్కా నరసింహ, బైకని నరేందర్ యాదవ్, అందె నరేష్ యాదవ్, చిలివేరు జున్ను, హరికృష్ణ, సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య, చిలివేరు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కుమ్మరి సంఘం భవనాన్ని కృష్ణారెడ్డి పరిశీలించారు.

## విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు



చౌటుప్పల్, జూలై 26 (ప్రజాజ్యోతి) : చౌటుప్పల్ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ బాలికలు, బాలుర గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ, మైనార్టీ స్కూళ్లలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరాలలో డాక్టర్ సంపత్, డాక్టర్ జయంత్, డాక్టర్ నరేష్, డాక్టర్ శివకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్చకులు నర్సింహాచార్యులకు ఇంటర్నేషనల్ అవార్డు



నార్కట్ పల్లి, జులై 26 (ప్రజాజ్యోతి) : నార్కట్ పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు ఉత్తర పల్లి నరసింహచార్యులకు అంతర్జాతీయ తెలుగు సాహితి సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఆధ్యాత్మికంగా అర్చక పౌరోహిత్యంలో ఎక్సలెంట్ అవార్డుకు ఎంపికయ్యారు.

# ఎర్ర పోచమ్మ తల్లి దేవాలయ చైర్మన్‌గా పెద్దల రమేష్



భూదాన్ పోచంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : మున్సిపాలిటీ పరిధిలోని హస్తినాపురం కాలనీలో శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ తల్లి దేవాలయ నూతన కమిటీని శనివారం ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా పెద్దల రమేష్ ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్ ఉపాధ్యక్షులు పెద్దల చిన్న యాదయ్య కరగల్ల బాల నరసింహ సహాయ కార్యదర్శిలు జోగు బాలందర్, చెరుకు సుధాకర్, కోశాధికారి మూటపురం నవీన్, సాంస్కృతిక కార్యదర్శి కొమ్ము సంతోష్, గౌరవ అధ్యక్షులు పోతగళ్ళ బిక్షపతి, గౌరవ సలహాదారులు కరగల్ల రంగయ్య, ధర్మకర్తలు పెద్దల దానయ్య పుట్టల దానయ్య పోతగళ్ళ దానయ్య ఎడ్ల చిరంజీవి పొతగల్ల ఐలయ్య ఎర్ర దానయ్య పోతగళ్ళ నాగేష్ లను ఎన్నికయ్యారు. అనంతరం పలువురు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యూరియా, డిఏపికి కొరత లేదు

**రైతులకి ఎంఆర్‌పికే ఎరువులు విక్రయించాలి**
**ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 26 (ప్రజాజ్యోతి) : యూరియా, డిఏపికి జిల్లాలో కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట పట్టణంలోని మార్కెట్ లోని రుక్మధార్ ఎరువుల దుకాణంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ దుకాణదారులు ఎంఆర్‌పి ధరలకే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. ఈ పాస్ మిషన్ ద్వారా నిల్వలు పరిశీలించారు. రైతులు ఏ రకం విత్తనాలు కొనుగోలు చేశారని యజమానిని అడగగా సన్నరకం ఎక్కువ కొనుగోలు చేసారని తెలిపారు. షాప్ లో ఉన్న యూరియా, డి ఎ పి నిలువలు పరిశీలించారు. ఎడ్లవెల్లి గ్రామానికి చెందిన బాను అను రైతుని మీకు ఎన్ని ఎకరాలు ఉంది, ఏ పంట వేశారు, ఎకరానికి ఎంత యూరియా ఉపయోగిస్తున్నారు అని అడిగగా 3 ఎకరాల వరి పంటకి కి 6 యూరియా బస్తాలు ఉపయోగిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి




నల్లగొండ జులై 26 (ప్రజాజ్యోతి) : న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.

శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సహకారంతో పిపీలు అయిన వారు తర్వాత కార్యకర్తలకు సమస్యలు వచ్చినప్పుడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులలో పార్టీ పరంగా పదవి వచ్చినంత సేపు పార్టీలో ఉండి ఆ తర్వాత పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకపోవడం సరైన విధానం కాదని సూచించారు.

పార్టీ కార్యకర్తలు కోర్టు కేసులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి న్యాయ సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లీగల్ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ను జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# కామ్రేడ్ ఎట్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆలేరు, జూలై 26 (ప్రజాజ్యోతి) : ఆలేరు మండల ప్రజాపరిషత్ మొట్టమొదటి అధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ సూదగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సభ అయన స్వగ్రామం ఆలేరు మండలం శర్బనపురం గ్రామం సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు సీనియర్ నాయకుడు సూదగాని సత్యరాజయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కామ్రేడ్ ఎట్టయ్య ఈ ప్రాంతంలో జరిగిన ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకులుగా నిలిచారని, వెట్టి చాకిరి, దొరల అఘాయిత్యాలకు వ్యతిరేకంగా ఆయన పోరాటాలు ప్రజలలో చైతన్యం నింపాయి అన్నారు. అయన ఆధ్వర్యం లో ప్రదర్శించిన వీధినాటకాలు, కళారూపాల ద్వారా ఉద్యమానికి దిక్సూచి అయ్యారు అని ప్రశంసించారు. మండలాల ఏర్పాటులో ఆలేరు ఎంపీపీగా ప్రత్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మొదటి కమ్యూనిస్టు నేతగా గుర్తింపు పొందిన ఎట్టయ్య ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే కట్టుబడి పనిచేసారని అన్నారు. అవినీతి, బంధుప్రీతి లేకుండా సమాజంలోని అట్టడుగు వర్గాల శ్రేయస్సే ఆయన లక్ష్యంగా కృషి చేశారని అన్నారు. ఈ వర్ధంతి సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య, ఎట్టయ్య గారి సతీమణి సూదగాని చంద్రకళ, సిఐటియు పట్టణ కన్వీనర్ మోరిగాడి రమేష్, గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, మాజీ సర్పంచులు సైదాపురం నర్సయ్య, సీత శ్రీహరి, సూదగాని నర్సమ్మ, జర్నలిస్ట్ సిరిగిరి స్వామి, గడ్డమీది యాదగిరి, వడ్డే మాను బాలరాజు, బుగ్గ ఎర్రయ్య, సూదగాని నరేందర్, తాళ్లపల్లి గణేష్, చెక్క పరశురాములు, రామచర్ల సిద్ధులు, అంగడి నగేష్, సూదగాని మల్లేశ్, అంగడి శ్రీను, కళమ్మ, లక్ష్మి, పెంటమ్మ, మణెమ్మ, బిక్షపతి, నర్సింగరావు, బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ వర్ధంతి సభలో పాల్గొన్న నేతలు కామ్రేడ్ ఎట్టయ్య గారి జ్ఞాపకాలను స్మరించు కుంటూ ఆయన నిబద్ధత, త్యాగస్వభా వం, ప్రజల పట్ల ఆయన పోరాట భావజాలాన్ని యువతలో నాటేలా తమ శ్రమను అర్పించాలంటూ పిలుపునిచ్చారు.



# సరస్వతీ విద్యాలయంలో బోనాల ఉత్సవాలు

ఆత్మకూర్ ఎం జూలై 26 (ప్రజాజ్యోతి) : ఆత్మకూరు మండల కేంద్రం లోని సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలైన ఎల్లమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి పోచమ్మ తల్లి దేవతలకు బోనాలు సమర్పించినారు. విద్యార్థిని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరియు పోతురాజు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాం డెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగుండాలని అన్నారు. అలాగే ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ బోనాల పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య , ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, యాసిన్, సుధాకర్, లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య, మాధవి, కృష్ణవేణి, గంగా, లక్ష్మి, ఉపేంద్ర, రేణుక, లావణ్యలు పాల్గొన్నారు..







# మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి

నడిగూడెం, జూలై 26, ప్రజా జ్యోతి: దేశంలో 11 సంవత్సరాల కాలంగా బిజెపి మతోన్మాద శక్తులు దేశంలో మతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై క్లాసు లు ప్రారంభించి మాట్లాడుతూ.. లౌకిక రాజ్యాంగాన్ని మార్చి సనాతన ధర్మం పేరుతో మనువాద రాజ్యాంగాన్ని అమలుకు బీజేపీ పూనుకుంటుందని ఆమె విమర్శించారు. కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి అనేక మంది లౌకిక మేధావులను అభ్యుదయ వాదులను హత్య చేస్తూ, ప్రశ్నించే గొంతు నొక్కుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం



చేశారు. దేశ పరిరక్షణ కోసం వామపక్ష లౌకిక శక్తులన్నీ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తన ఎన్నికల వాగ్దానాలో ప్రకటించిన పథకాలు నేటికీ అమలుకు నోచుకోవటం లేదనిఅన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే రెండు మాసాలలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భం గా సిరిపురం, గోపాలపురం గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుండి 30 కుటుంబాల నుండి పార్టీ లో చేరారు. ఈ శిక్షణా తరగతుల్లో ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి సత్యనారాయణ వ్యవహరించిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాములు వివిధ అంశాలపై క్లాసులు భోదించారు. ఈ శిక్షణా తరగతులకు మండల కమిటీ సభ్యులు వీరాంజనేయులు, హనుమయ్య, కిషోర్, వెంకన్న,సుధాకర్ రెడ్డి, సైదులు, నాగమణి,స్వాతి,సైదా హుస్సేన్, హనీఫ్, సంపత్, పిచ్చయ్య, మస్తాన్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి



వలిగొండ జులై26 (ప్రజాజ్యోతి) : ప్రమాద వశాత్తు నీటి సమౌలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని జాలుకాల్వలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంద్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా కాకునూరు మండలం బోడిపాలెం కు చెందిన కనికంటి వీరేంద్ర చౌదరి (27) అను వ్యక్తి జాలుకాల్వలోని దివీస్ ల్యాబరేటరీ చెందిన శ్రీ శ్రీ మాన్ పవర్ వాటర్ సంపు వద్ద రెండు సంవత్సరాల నుండి వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నడు. మోటారు పంపు మరమ్మతులు చెందుతుండగా ప్రమాద వశాత్తు కాలుజారి సంపులో పడి మృతి చెందాడు. తోటి సిబ్బంది గమనించి వారిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంపులో నీటి తోడి మృతదేహాన్ని శుక్రవారం రాత్రి బయటకు తీశారు. శనివారం మృతుని తండ్రి శ్రీనివాస్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై యూగందర్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని ఆదరించండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



రామన్నపేట జూలై 26 (ప్రజాజ్యోతి) : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా గెలిపించండి అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి కోరారు. శనివారం నాడు మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాసాలు నిర్వహించారు. కార్యశాల కు ముఖ్యఅతిథిగా దోనూరు వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రైతులకు అందరికీ రుణమాఫీ జరగలేదని, రైతుబంధు రైతులందరికీ పూర్తిగా రాలేదని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కేటాయించి చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. ముస్లింలకు 10% రిజర్వేషన్లు ఇందులో కలుపుతూ మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మదూరు ప్రభాకర్ రావు, పల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, బట్టే రమేష్, మల్లికార్జున చారి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



వలిగొండ జులై 26 (ప్రజాజ్యోతి):పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణి చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పంచాయతీ రాజ్ భాస్కర్ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఆలస్యం చేయొద్దని త్వరిత గతిన పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయనను పంచాయతీ కార్యదర్శి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ బ్లాస్టింగ్‌తో ఉలిక్కిపడ్డ గ్రామస్తులు

### స్టోన్ క్రషర్ వద్ద పెద్ద పెద్ద శబ్దాలు, దుర్వాసనతో భయాందోళన

గరిడేపల్లి, జూలై 26 (ప్రజా జ్యోతి) : భారీ బ్లాస్టింగ్ తో గ్రామస్థులు ఉలిక్కి పడిన సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కీతవారి గూడెం గ్రామానికి సమీపంలో ఉన్న ఓ స్టోన్ క్రషర్‌లో శనివారం రాత్రి సంభవించిన భారీ బ్లాస్టింగ్ కారణంగా గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారని, సాధారణంగా బ్లాస్టింగ్ జరిగే ప్రాంతం కావడంతో ప్రజలు అలవాటు పడ్డా,ఈసారి శబ్ద తీవ్రత మామూలు కంటే అత్యధికంగా ఉండటంతో కీతవారిగూడెంతో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు భయబ్రాంతులకు లోనయ్యా రు. బ్లాస్టింగ్ సమయంలో వచ్చిన పెనుశబ్దంతో గ్రామంలోని రేకుల ఇండ్లు, షెడ్లు కంపించాయి. ఇండ్లలోని వస్తువులు కిందపడడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అంతేకాకుండా, కొంతసేపు తీవ్ర దుర్వాసనతో పాటు గ్యాస్ లాంటి వాసన వ్యాపించడంతో ప్రజలు చిన్నారులు వృద్ధులు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గతంలోనూ పలు సార్లు ఇక్కడ బ్లాస్టింగ్‌లు జరిగాయని గ్రామస్థులు తెలిపారు. అయితే ఈసారి మాత్రం శబ్దం తీవ్రత, దుర్వాసన తీవ్రంగా ఉండటం వలన గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### వెంటనే స్పందించిన ఎస్ఐ



కీతవారిగూడెం గ్రామ సమీపంలోని ఓ స్టోన్ క్రషర్ మిల్లులో బ్లాస్టింగ్ కారణంగా గ్యాస్ లీకేజీ అవుతుందంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ వెంటనే స్పందించి హుటాహుటిన కీతవారి గూడెం గ్రామానికి చేరుకుని సంఘటనకు సంబంధించిన వివరాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



ఆత్మకూర్ ఎం జూలై 26 (ప్రజాజ్యోతి) : ఆత్మకూరు మండలం ఖపురాయిపల్లి గ్రామంలో రైతు దేవినేని వినోద్ వారి గేదె ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది విలువ దాదాపు సుమారుగా ఒక లక్ష రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు వినోద్ వేడుకుంటున్నాడు..

## ఆర్మీ సైనిక కుటుంబాలకు సన్మానం



ఆత్మకూర్ ఎం జూలై 26 (ప్రజా జ్యోతి) : శనివారం 26 కార్గిల్ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రముకి చెందిన చెరుకు వెంకట్. గడ్డం సాయి. బత్తిని ప్రదీప్ కుటుంబాలను వారి ఇంటి వద్ద సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీవర్ సర్వీస్ సెంటర్ అధికారి డా.ఎస్ అరుణ్ కుమార్‌కు ఘన సన్మానం



భూదాన్ పోచంపల్లి, జూలై 26 (ప్రజాజ్యోతి) : వీవర్ సర్వీస్ సెంటర్ అధికారి డా.ఎస్ అరుణ్ కుమార్‌కు రాష్ట్రపతి జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా పోచంపల్లి చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షులు భారత లవ కుమార్ సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే పోచంపల్లి చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు పలు విషయాలపై చర్చించి, పోచంపల్లి ఇక్కత్ పరిశ్రమను అభివృద్ధి చేయుటకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు సంఘ కార్యదర్శి ముసునూర్ నరసింహ ఉపాధ్యక్షులు ఈపూరు ముత్యాలు కుడికాల రామనరసింహ క్యాషియర్ మంగళంపల్లి రమేష్ సహాయ కార్యదర్శి గంజి బాలరాజు కొండగట్ల శంకరయ్య సీత కృష్ణ వేముల నరేష్ కడవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో అక్రమ్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, జులై 26 (ప్రజాజ్యోతి) : రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి అక్రమ్ జన్మదిన వేడుకలు నకిరేకల్రహిమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయనను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలుహితెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, ఎండి రెహాన్, జిల్లా వెంకటేశం, రామిని రమేష్, శంబాల వెంకటేశం,ఎర్ర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.